# టెక్సాస్‌లో 'టాన్‌టెక్స్' సాహితీసభ



ఎన్‌జె స్టేట్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ చివుకుల ఉపేంద్ర, సంస్కృతాచార్యుడు డాక్టర్ వేదాల శ్రీనివాసాచార్యులు, టాన్‌టెక్స్ అధ్యక్షుడు రాజారెడ్డి, తానా కార్యదర్శి ప్రసాద్ తోటకూర. ఉపేంద్ర చివుకుల, రాజారెడ్డి, ప్రసాద్ తోటకూర

నెట్‌డెస్క్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(టాన్‌టెక్స్) ఆధ్వర్యంలో 'తెలుగు సాహిత్యవేదిక' తరఫున సెప్టెంబరు 16న టెక్సాస్‌లోని ఇర్వింగ్ రెస్టారెంట్‌లో రెండవ సాహిత్య సమావేశం జరిగింది. ముఖ్య వక్తగా ఓక్లహోమా సెంట్రల్ వర్సిటీ సంస్కృత, వేదాంత శాఖలలో ఆచార్యుడు డాక్టర్ వేదాల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఉద్యోగంతో పాటు ఆయన ఓక్లహోమా హిందూదేవాలయంలో అర్చక విధులను నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా న్యూజెర్సీ స్టేట్ అసెంబ్లీ (డెమాక్రాట్) డిప్యూటీ స్పీకర్ చివుకుల ఉపేంద్ర పాల్గొన్నారు. అతిథులను సభికులకు ప్రసాద్ తోటకూర పరిచయం చేశారు. సమావేశానికి 'టాన్‌టెక్స్' అధ్యక్షుడు రాజారెడ్డి అధ్యక్షత వహించారు.

'సాహిత్యం' పదానికి కల విస్తృతార్థాన్ని డాక్టర్ వేదాల వివరించారు. ఆంధ్ర సాహిత్యంలో పోతన భాగవతం ప్రాముఖ్యం గురించి ఆయన ఉపన్యసించారు. ఆది కవులైన కవిత్రయం నుంచి పోతన వరకు (10-15 శతాబ్దాలు), తరువాత 20వ శతాబ్దపు భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, స్త్రీజనోద్ధరణ సాహిత్యం, దళితసాహిత్యం గురించి ఆయన సాహిత్యం పరిణామదశను వివరించారు. పోతన భాగవతం నుంచి అణిముత్యాలైన పద్యాలను ఆయన గానం చేశారు. తిమ్మన పారిజాతాపహరణం, కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం గురించి వివరించారు. సదాశివుని ఢమరుకం నుంచి సంస్కృత వర్ణమాల వెలువడిందని తెలిపారు. సప్తరుషులు వాటిని వివిధ అచ్చులుగా, హల్లులుగా వర్గీకరించారన్నారు.

అవి తెలుగుసాహిత్యంలోకి చొచ్చుకువచ్చాయన్నారు.

వచ్చే శతాబ్దంలో తెలుగు భాష వినియోగం విపరీతంగా తగ్గిపోవచ్చని చివుకుల ఉపేంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు భాష, సంస్కృతిని సంరక్షించేందుకు దకు చర్యలు తీసుకోవాలని కోరారు. నన్నయ, పోతన రచనలనుంచి డాక్టర్ రమణ జువ్వాడి పలు పద్యాలను ఉదహరించారు. నందివాడ ఉదయభాస్కర్ 'వానవెలిసిన సాయంత్రం' పుస్తకంలో సాహిత్యం గురించి వివరించారు.

ఆహూతులకు ప్రసాద్ తోటకూర కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే సమావేశం అక్టోబరు 21న సాయంత్రం 3-5 గంటలకు జరుగుతుందని సమావేశస్థలిని తరువాత ప్రకటిస్తామని ఆయన చెప్పారు.